

# కరెంట్ మీటర్

మెదడుకు మేత.. మీకు తెలుసా?

**1** సినీ నటుడు చంద్రమోహన్ తన 50 ఏండ్ల నట జీవితంలో నాలుగు తరాల తెలుగు నటులతో కలిసి వెండితెరను అలరించారు. ఆయన హీరోగా నటించిన తొలి చిత్రం ఏది?

**2** అమెరికాలోని వర్జీనియా రాష్ట్ర చట్టసభకు వరుసగా మూడో సారి సెనెటర్‌గా ఎన్నికై వార్తల్లో నిలిచిన హైదరాబాదీ?

**3** హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ముప్పై లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో తమ రెండో అతిపెద్ద కార్యాలయ భవన నిర్మాణం ప్రారంభించిన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ దిగ్గజం ఏది?

**4** క్రికెట్ బోర్డు వ్యవహారాల్లో ప్రభుత్వం జోక్యం చేసుకున్న కారణంగా అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) ఏ దేశపు క్రికెట్ జట్టు సభ్యత్వాన్ని సస్పెండ్ చేసింది?

**5** అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (యూఎస్ ఎఫ్‌డీఏ) ఇటీవల చికున్‌గున్యా వ్యాధి నివారణ తొలి టీకాకు ఆమోదం తెలిపింది. దాని పేరేంటి? ఏ కంపెనీ తయారుచేసింది?

**6** ఆస్ట్రేలియా మహిళల క్రికెట్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తూ కెప్టెన్‌గా ఐదు, జట్టులో సభ్యురాలిగా మరో రెండు.. మొత్తంగా ఏడు ప్రపంచ కప్‌లు సాధించిపెట్టి ఇటీవల తన 13 ఏండ్ల క్రికెట్ ప్రస్థానానికి వీడ్కోలు పలికిన క్రికెటర్ ఎవరు?

**7** కూరగాయల డబ్బాగా పొరబడి.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)తో పనిచేసే రోబో చేతిలో గాయపడి.. ఓ మనిషి మరణించిన వార్త ప్రముఖంగా నిలిచింది. ఈ దుర్ఘటన ఏ దేశంలో జరిగింది?

**8** ఒక ప్రసిద్ధ ఆలయంలోని కోనేరులో శాకాహార మొసలి ఒకటి గతేడాది మరణించింది. దానిస్థానంలో మరో మొసలి ప్రత్యక్షమైన సంఘటన ఇటీవల వార్తల్లో నిలిచింది. ఆ ఆలయం ఏది?

**9** వివాదాలు, సమస్యలతో సహవాసం చేస్తూ 14 ఏండ్ల ప్రస్థానం తర్వాత మూతపడిన ప్రముఖ ఆన్‌లైన్ చాట్ ప్లాట్‌ఫాం ఏది?

**10** అయోధ్యలో దీపావళి సందర్భంగా దీపోత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ ఏడాది దీపోత్సవం అత్యధిక దీపాలు వెలిగించిన వేడుకగా గిన్నిస్ రికార్డు సాధించింది. మొత్తం వెలిగించిన దీపాలు ఎన్ని?




















## సమాధానాలు

1. రంగులరాట్నం
2. ఘజాలా హష్మీ
3. గూగుల్
4. శ్రీలంక క్రికెట్ జట్టు
5. ఇక్స్‌చిక్, ఫ్రాన్సుకు చెందిన వాల్నేవా
6. మెగ్ లానింగ్
7. దక్షిణ కొరియా
8. కేరళ రాజధాని తిరువనంతపురంలోని అనంతపద్మ నాభ ఆలయం
9. ఒమెగిల్
10. సరయూ నదిపై 51 ఘాట్లలో 22.23 లక్షల దీపాలు